క్లుప్తంగా

కొండ చిలువ హల్‌చల్

ఉయ్యాలవాడ: స్థానిక బీసీ కాలనీలో సోమవారం రాత్రి కొండ చిలువ హల్‌చల్ చేసింది. కార్తీక మాసం కావడంతో రాత్రి వివిధ ఆలయాల్లో భజన కార్యక్రమాన్ని ముగించుకుని భక్తులు గృహాలకు చేరుకునే సమయంలో బీసీ కాలనీలో కొండ చిలువ కనిపించింది. రహదారిపై నుంచి ఓ ఇంట్లోకి ప్రవేశిస్తుండగా స్థానికులు గుర్తించి ప్లాస్టిక్ డ్రమ్ముతో పట్టుకుని ఆటోలో తీసుకెళ్లి కుందూనదిలో వదిలారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

- రూ.1.28 లక్షల నగదు, 5 బైక్‌లు, 9 సెల్‌ఫోన్లు స్వాధీనం

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న సీఐ

మంత్రాలయం: బూదూరు పంపుహౌస్ తుంగభద్రనది తీరం వద్ద 10 మంది పేకాట రాయుళ్లను మంగళవారం పోలీసులు అరెస్ట్ చేశారు. సీఐ రామంజులు, ఎస్ఐ పరమేష్‌నాయక్ తెలిపిన వివరాలు.. ఆదోనికి చెందిన తిమ్మయ్య, హుస్సేన్, వీరేష్, గంగన్న, బసప్ప ఎమ్మిగనూరుకు చెందిన ఆనంద్, రామకృష్ణ కర్ణాటక రాష్ట్రం రాయచూర్‌కు చెందిన మల్లేష్, సూగూరు రెడ్డి, బసన్నగౌడ్‌లతోపాటు మరికొంత మంది పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి సోదాలు నిర్వహించి 10 మందిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.1.28 లక్షల నగదు, 5 బైకులు, 9 సెల్‌ఫోన్లు సీజ్ చేశారు. పరారైన మరికొంతమందిని త్వరలోనే పట్టుకుంటామని సీఐ తెలిపారు. ఎక్కడైనా మద్యం అమ్మకాలు, పేకాట నిర్వహణ జరుగుతుంటే 9121101151, 9121101152 నంబర్లకు సమాచారం ఇవ్వాలని వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

మిర్చి దిగుబడులకు నిప్పు

మంటల్లో తగలబడిపోతున్న మిర్చి

ఎమ్మిగనూరు రూరల్: ఆరుగాలం కష్టించి పండించిన మిర్చి దిగుబడులకు గుర్తు తెలియని దుండగులు నిప్పుపెట్టడంతో బాధిత రైతు గుండెలు బాధుకున్నాడు. ఈ ఘటన మండల పరిధిలోని ఎర్రకోట గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు శ్రీనివాసులు మూడు ఎకరాలు కౌలుకు తీసుకొని మిరప సాగు చేశాడు. పెట్టుబడి, కూలీల ఖర్చులకు దాదాపు రూ.3 లక్షలు ఖర్చు చేశాడు. ఇటీవల కోత కోసి కల్లంలో 15 క్వింటాళ్ల దిగుబడులు ఆరబెట్టుకున్నాడు. మరో మూడు రోజుల్లో గుంటూరు మార్కెట్‌కు తరలించాలని నిర్ణయించుకున్నాడు. కాగా సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు దిగుబడులకు నిప్పంటించారు. మంటలు ఎగిసిపడుతుంటంతో పొలం పక్కన రైతులు శ్రీనివాసులకు సమాచారం అందించారు. మంటలు ఆర్పేందుకు రైతులు ఎంత ప్రయత్నించినా ప్రయోజనం లేకుండా పోయింది. మంటల్లో పూర్తిగా మిరప కాలి బూడిదైంది. దాదాపు రూ.2 లక్షల వరకు నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. మంగళవారం ఉదయం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు రైతు తెలిపారు.

సీసీ టీవీ రిపేరీలో శిక్షణ

కర్నూలు(అగ్రికల్చర్): ఉమ్మడి కర్నూలు జిల్లాలోని గ్రామీణ యువకులకు కెనరా బ్యాంక్, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ సీసీటీవీ-కెమెరా అమరిక, రిపేరిలో డిసెంబరు 7 నుంచి 13 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ డైరెక్టర్ పుష్పక్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 18 నుంచి 45 ఏళ్ల లోపు వయస్సు ఉండి చదవడం, రాయడం వచ్చిన వారు అర్హులన్నారు. ఉచిత భోజనం, హాస్టల్ వసతి ఉంటుందని, ఆసక్తి ఉన్న యువకులు నాలుగు ఫొటోలు,రేషన్, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా, విద్యార్హత ధ్రువపత్రాల నకళ్లతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9000710508 సంప్రదించవచ్చన్నారు.

చలి.. చంపేస్తోంది!

- ముమ్మరంగా శీతల గాలులు
- చీకటి పడగానే చల్లగా మారుతున్న వాతావరణం
- జిల్లాలో 15 డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రతలు
- ఫ్లూ, జ్వరాలతో ప్రజలు సతమతం

చలి కాచుకుంటున్న దృశ్యం

కర్నూలు(హాస్పిటల్): జిల్లాలో మొన్నటి వరకు ఆలస్యం అయ్యిందనుకున్న శీతాకాలం ఎట్టకేలకు వచ్చేసింది. వచ్చీరాగానే శీతల గాలులు వీస్తోంది. సాయంత్రం అయ్యిందంటే చాలు వాతావరణం చల్లగా మారిపోతోంది. రాత్రి గడిచేకొద్దీ మరింత చల్లగా మారి జనాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఈ సమయంలో బయటకు రావాలంటేనే జనం జంకుతున్నారు. వెచ్చదనం కోసం తపించిపోతున్నారు. జిల్లాలో చలిపులి భయపెడుతోంది. మొన్నటి వరకు కార్తీకమాసం ప్రారంభమైనా ఇంకా చలి ప్రారంభం కాలేదని అందరూ అనుకున్నారు. కార్తీక మాసం వచ్చి పక్షం రోజులు గడిచిపోయాక శీతల గాలులు ప్రారంభమయ్యాయి. సాయంత్రం 6 నుంచి ఉదయం 8 గంటల వరకు చలి తీవ్రత ఎక్కువగా ఉంటోంది. కర్నూలు,కోడుమూరు, పత్తికొండ, ఆదోని, ఎమ్మిగనూరు, ఆలూరు, మంత్రాలయం ఇలా అన్ని చోట్లా శీతలగాలులు వీస్తున్నాయి. వ్యవసాయ భూములుండే గ్రామీణ ప్రాంతాల్లో చలి ప్రభావం మరింత ఎక్కువగా ఉంది. ఈ క్రమంలో చలి కారణంగా ప్రజలు జలుబు, జ్వరం, దగ్గు బారిన పడుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, వ్యాధినిరోధక శక్తి తక్కువగా ఉన్న వారు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.చాలా మంది శ్వాసనాళాలు మూసుకుపోయి ఊపిరాడక ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఇదే సమయంలో ఒకరకమైన ఇన్‌ఫ్లూయెంజా వైరస్ కూడా ఈ సీజన్‌లో వచ్చే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. శీతల గాలుల నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు.

ఆసుపత్రులకు పెరిగిన రోగులు

వాతావరణంలో మార్పులు చోటుచేసుకోవడంతో ఆసుపత్రులకు రోగులకు సంఖ్య పెరుగుతోంది. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని ఊపిరితిత్తుల విభాగానికి గతంలో ప్రతి బుధ, శనివారాలు ఓపీ ఉండేది. ప్రస్తుతం ప్రతిరోజూ 50కి పైగా రోగులు వస్తుండగా, గత మూడు రోజుల నుంచి రోగుల సంఖ్య 60 దాటుతోంది. అలాగే ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్‌లల్లో జనరల్ ఫిజీషియన్లు, కార్డియాలజిస్టులు, పల్మనాలజిస్టుల వద్ద కూడా రోగుల సంఖ్య 30 శాతం పెరిగినట్లు వైద్యులు చెబుతున్నారు.

దీర్ఘకాలిక రోగులూ జాగ్రత్త

చలికాలంలో శీతల గాలులు వీస్తున్న వేళ దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. మధుమేహం, బీపీ, థైరాయిడ్, ఆస్తమా, సీఓపీడీతో బాధపడేవారు దగ్గు, జలుబు, ఆయాసం వస్తే అశ్రద్ధ చేయకుండా వైద్యులను కలిసి వారి పరిస్థితిని వివరించి చికిత్స తీసుకోవాలి. వీరు చలి కాలంలో ఉదయం వేళ మంచుకురుసే సమయంలో వాకింగ్‌కు వెళ్లకపోవడమే మంచిదని వైద్యులు చెబుతున్నారు.

ఊపిరితిత్తుల సమస్యలున్న వారు జాగ్రత్త

చలికాలంలో టీబీ, సీవోపీడీ, ఆస్తమా రోగులు చాలా జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా వీరు చలికి తిరగకూడదు. ఉదయం వాకింగ్ పూర్తిగా మానేయాలి. వేడి పదార్థాలను తీసుకోవాలి. వేడిగా ఉన్న ద్రవపదార్థాలను తాగాలి. ముఖ్యంగా నీటిని ఎక్కువగా తాగాలి. నీళ్లు తక్కువగా తాకితే ఇరిటేషన్, దగ్గు వస్తుంది. సీజన్‌లో లభించే పండ్లు కూడా బాగా తినాలి. ఊపిరితిత్తుల సమస్యలున్న వారు మందులు దగ్గర ఉంచుకోవాలి. ఏదైనా ఇబ్బంది వస్తే వైద్యులను కలిసి చికిత్స తీసుకోవాలి.

– డాక్టర్ కె. వినోద్ ఆచారి, ఊపిరితిత్తుల వ్యాధుల నిపుణులు, కర్నూలు

పిల్లలకు వెచ్చదనాన్ని ఇవ్వాలి

శీతలగాలులు వీస్తున్న ఇలాంటి సమయంలో చిన్నపిల్లలకు వైరల్ ఇన్‌ఫెక్షన్లు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. ప్రధానంగా దగ్గు, ఆయాసంతో పాటు ఆస్తమా వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఈ సమయంలో జలుబు, జ్వరం, తలనొప్పి, కళ్లు మంటలు, ఒళ్లు నొప్పులు మొదలైన లక్షణాలు వారిలో కనిపిస్తాయి. ఇలాంటి సమయంలో పిల్లలకు తగిన విశ్రాంతి ఇవ్వాలి. వెచ్చదనాన్ని ఇవ్వాలి. ఈ సీజన్‌లో పిల్లలు చలిగాలికి ప్రభావితం గాకుండా జాగ్రత్త పడాలి. ద్రవపదార్థాలను ఎక్కువగా ఇవ్వాలి. వైద్యుల సూచన మేరకు మందులు వాడాలి.

– డాక్టర్ అమరనాథ్‌రెడ్డి, చిన్నపిల్లల వైద్యులు, కర్నూలు

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

రమేష్(ఫైల్)

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని పెట్నికోటలో ఓ వ్యక్తి మంగళవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన పామిడి రమేష్(40) లారీలకు నాపరాళ్ల లోడింగ్ పనులకు వెళ్లేవాడు. ఏడాది క్రితం కల్వటాల సమీపంలో బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఇటీవల కోలుకున్నాడు. రోజు మాదిరిగానే పనికి వెళ్లి ఇంటికి చేరుకొని నిద్రకు ఉపక్రమించాడు. తెల్లవారే సరికి విగతజీవిగా మారాడు. గుండె పోటుతో మృతి చెందాడని భార్య పామిడి రమాదేవి చెబుతుండగా గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న సీఐ రమేష్‌బాబు గ్రామానికి చేరుకొని మృతదేహంతోపాటు ఇంటి పరిసరాలను పరిశీలించారు. అనంతపురం జిల్లా పుట్లూరుకు చెందిన ఓ వ్యక్తితో కలిసి భార్యే భర్తను హత్య చేసినట్లు గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తుండటంతో పోలీసులు ఆ దిశగా విచారణ చేస్తున్నారు. మృతుడి సోదరి గూటం రమాదేవి ఫిర్యాదు మేరకు అనుమానాస్పదంగా మృతి చెందినట్లు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నామని సీఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అవుకు సీహెచ్‌సీకి తరలించారు. మృతుడికి భార్యతోపాటు కొడుకు, కూతురు ఉన్నారు.

పోరాటాలకు సిద్ధం కావాలి

- కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్ పిలుపు

కర్నూలులో ర్యాలీ నిర్వహిస్తున్న ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు

కర్నూలు(సెంట్రల్): ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు అన్ని వర్గాల ప్రజలు సిద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్ పిలుపునిచ్చారు. పీఎం మోదీ, సీఎం చంద్రబాబు కార్మిక, కర్షకుల వ్యతిరేకులంటూ మండిపడ్డారు. మంగళవారం కేంద్ర కార్మిక, కర్షక సంఘాల పిలుపు మేరకు కర్నూలు నగరంలో జెడ్పీ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ ఎదుట మోదీ, చంద్రబాబులకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తంచేశారు. ఏఐటీయూసీ, సీఐటీయూ జిల్లా కార్యదర్శులు ఎస్.మునెప్ప, ఎండీ అంజిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో గఫూర్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మికులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. ఎన్నో త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మికులను బానిసల్లాగా మార్చారని దుయ్యబట్టారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు తీసుకొచ్చి ఈజ్ ఆఫ్ డూయింగ్ అంటూ వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్న ప్రభుత్వం కార్మికుల గోడు పట్టించుకోవడం లేదని విమర్శించారు. 375 రోజులు కొనసాగిన రైతు ఉద్యమం సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో మోదీ విఫలమయ్యారన్నారు. ఎంఎస్ స్వామినాథన్ సిఫారసులను అమలుచేయాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు అవసరమైన చట్టాన్ని పార్లమెంట్‌లో ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం ప్రతి రైతుకు రూ.20 వేల పెట్టుబడి డబ్బు ఇవ్వాలని, పంటలను కనీసం మద్దతు ధరతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి జే లలితమ్మ మాట్లాడుతూ ఆశావర్కర్లు, అంగన్‌వాడీలకు వేతాలను పెంపుతోపాటు ఇతర సమస్యలను పరిష్కరిస్తామని సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నారాయణ, ఏఐపీకేఎస్ నాయకులు మల్లికార్జున, టీయూసీఐ నాయకులు తిరుపాలు, ఐఎన్‌టీసీ నాయకులు సుంకన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. నిత్యావసరాల ధరలు పెరిగిపోతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్, నాయకులు నరసింహులు,సాయిబాబ, అబ్దుల్‌దేశాయ్,విజయ్ రాముడు,రాజశేఖర్, ఏఐటీయూసీ నాయకులు చంద్రశేఖర్, వెంకటేష్, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు సీజ్

బస్సును సీజ్ చేయడంతో డోన్ బస్టాండ్‌లో నిరీక్షిస్తున్న నేపాల్ ప్రయాణికులు

- రూ.2.67 లక్షల జరిమానా
- మూడున్నర గంటల పాటు పిల్లాపాపలతో తీవ్ర ఇబ్బందులు పడిన నేపాల్ ప్రయాణికులు

డోన్ టౌన్: ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును సీజ్ చేయడంతో అందులోని నేపాలీ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. భారీ జరిమానా చెల్లించడంతో దాదాపు మూడున్నర గంటల తర్వాత బస్సును రిలీజ్ చేయడంతో వారు ఊపిరి పీల్చుకున్నారు. ప్రయాణికులు తెలిపిన వివరాలు.. నేపాల్‌కు చెందిన దాదాపు 60 మంది బతుకు దెరువు కోసం నాగాలాండ్‌లో రాజస్తాన్ రిజిస్ట్రేషన్ డబుల్‌డెక్కర్ బస్సును అద్దెకు తీసుకుని రెండు రోజుల క్రితం బెంగళూరుకు బయలుదేరారు. మంగళవారం సాయంత్రం 6గంటలకు డోన్ వద్ద మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్ తన సిబ్బందితో బస్సును తనిఖీ చేశారు. ఏపీ ట్యాక్స్ చెల్లించకుండా బస్సు నడుపుతున్నట్లు గుర్తించి రూ.2.67 లక్షల జరిమానా విధించారు. చెల్లించేందుకు అంత పెద్ద మొత్తం డ్రైవర్ వద్ద లేకపోవడంతో బస్సును ఆర్టీసీ డిపోకు తరలించారు. అందులోని ప్రయాణికులను డోన్ బస్టాండ్‌లో దించివేయడంతో వారికి దిక్కుతోచని స్థితి ఏర్పడింది. ప్రయాణికుల్లో చిన్నపిల్లలు ఉండటం, బస్టాండ్‌లో తాగునీరు లేకపోవడం, తినటానికి హోటల్ కూడా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. డ్రైవర్ ఎలాగోలా యాజమాన్యంతో మాట్లాడి, డబ్బు ట్రాన్స్‌ఫర్ చేయించుకుని జరిమానా చెల్లించి బస్సును రిలీజ్ చేయించుకునేలోపు రాత్రి 9.30 అయ్యింది. దాదాపు మూడున్నర గంటల పాటు ప్రయాణికులు నిరీక్షించాల్సి వచ్చింది.

రైల్వే ట్రాక్ వద్ద యువకుడి మృతదేహం

షేక్ షాబీర్(ఫైల్)

ఆదోని సెంట్రల్: నగరూర్-ఆస్పరి రైల్వే స్టేషన్ల మధ్యలో రైల్వే ట్రాక్ పక్కన ఓ యువకుడి మృతదేహం లభ్యమైంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు.. పట్టణంలోని కార్వాన్‌పేటకు చెందిన ఖాజా హుసేన్ కుమారుడు షేక్ షాబీర్(31) బేల్దార్ పని చేసుకొని జీవనం సాగించేవాడు. మంగళవారం షేక్ షాబీర్ ఘటనా స్థలంలో విగత జీవిగా పడి ఉండటంతో స్థానికులు గుర్తించి రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు అక్కడికి చేరుకుని వివరాలు సేకరించి తల్లిదండ్రులకు చేరవేశారు. రైలు నుంచి జారిపడ్డాడా, లేక రైలు ఢీకొని మృతి చెందాడా అనే విషయాలు విచారణలో తెలియాల్సి ఉంది. మృతుడికి భార్య అమినాబీ, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

కోలుకోలేక వృద్ధురాలి మృతి

నారాయణమ్మ(ఫైల్)

చాగలమర్రి: గీజర్ పేలి గాయపడిన ఓ వృద్ధురాలు కర్నూలు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మంగళవారం మృతి చెందింది. ఎస్ఐ రమేష్‌రెడ్డి తెలిపిన వివరాలు.. మండలంలోని చిన్నవంగలి గ్రామానికి చెందిన బాపతి నారాయణమ్మ (61) ఈనెల 12న బాత్రూంలో స్నానం చేస్తుండగా గీజర్ పేలి మంటలు వ్యాపించటంతో తీవ్రంగా గాయపడింది. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించటంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ కోలుకోలేక మృతి చెందింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నాటుసారా బట్టీలు ధ్వంసం

- ముగ్గురు విక్రయదారుల అరెస్టు

సారా తయారీకి వినియోగించే సామగ్రిని స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు

కర్నూలు: స్థానిక బంగారుపేట శివారులోని కేసీ కెనాల్ గట్టుపై నాటుసారా స్థావరాలను ఎక్సైజ్ పోలీసులు ధ్వంసం చేశారు. సీఐలు రాజేంద్రప్రసాద్, చంద్రహాస్, కృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది బృందాలుగా ఏర్పడి మంగళవారం ఉదయం బంగారుపేటలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. కేసీ కెనాల్ గట్టు వెంట ఉన్న బట్టీలు ధ్వంసం చేసి సారా తయారీకి వినియోగించే సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. 2,700 లీటర్ల బెల్లం ఊట, 85 లీటర్ల నాటుసారా ధ్వంసం చేసి సారా విక్రయాలు జరుపుతున్న బంగారుపేట ఎం.కన్య, దిన్నెదేవరపాడు బోయ మద్దమ్మ, బుధవారపేట బోయ సుధాకర్‌బాబులను అరెస్టు చేసి జైలుకు పంపినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

WANTED

- **AP TS NEWS APP** ఫిమేల్ టెలికాలర్స్. జీతం: 10 వేల నుండి 30 వేల వరకు. మార్కెటింగ్ కావలెను. జీతం: 18 వేల నుండి 40 వేలు. సంప్రదించండి. 99666 76646 [L-794856]
- **AP & TG** ప్రముఖ TV చానల్లో మీ జిల్లాలో పనిచేయుటకు డిస్ట్రిక్ట్ ఇన్‌చార్జ్, నియోజకవర్గ ఇన్‌చార్జెస్, మండల రిపోర్టర్స్ కావలెను. సంప్ర।। 94939 47007 [V- 823957]
- **కన్సల్టెన్సీ కాదు. VIP ఇంట్లో** పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు,RMP&డాక్టర్స్ కావలెను. జీ:15- 40 వేలు. ఫ్రీ రూం+ భోజనం. HYD. 9182260297 [HA-99097]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

HDFC BANK We understand your world

బ్రాంచ్ ఆఫీస్: HDFC బ్యాంక్ లిమిటెడ్, డి.నం.40/304, క్రిష్ణ జ్యోత్స్న కాంప్లెక్స్, భాగ్యనగర్, మౌర్య ఇన్ హోటల్, కర్నూల్, పిన్: 518001

అమ్మకానికి బహిరంగ ప్రకటన

SARFAESI చట్టం, 2002లోని రూల్ 9(1)తో చదువబడే రూల్ 8(6) క్రింద చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం ప్రకటన

పై చట్టంలోని సెక్షన్ 13 (2) క్రింద జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా, SARFAESI చట్టంలోని సెక్షన్ 14 క్రింద జారీ చేసిన **15.12.2022** తేదీగల ఉత్తర్వు ఆధారంగా HDFC బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి దిగువ తెలిపిన ఆస్తిని భౌతిక స్వాధీనం చేసుకున్నారు. సెక్యూర్డ్ క్రెడిటార్లకు బకాయి ఉన్న మొత్తాన్ని రాబట్టుకునేందుకు **20.11.2021** నాటికి **రూ.2,11,38,222.61/- (రెండు కోట్ల పదకొండు లక్షల ముప్పై ఎనిమిది వేల రెండు వందల ఇరవై రెండు రూపాయల అరవై ఒక్క పైసలు మాత్రమే)** ప్లస్ **21.11.2021** నుండి వసూలయ్యే తేదీ వరకు వర్తించు వడ్డీ, ఖర్చులు మరియు ఇతర చార్జీలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తేదీన ఇ-వేలం ద్వారా సదరు చట్టంలోని రూల్ 8 క్రింద దిగువ వివరించిన ఆస్తిని **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా"** ప్రాతిపదికపై విక్రయించుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ నిర్ణయించారు. రుణగ్రహీత/ తనఖాదారు/ గ్యారంటారు/ సెక్యూర్డ్ ఆస్తి/ బకాయిలు/ రిజర్వు ధర/ తేదీ మరియు సమయం, బయానా మరియు బిడ్ పెంపుదల మొత్తం వివరాలు దిగువ తెలుపబడినవి.

క్ర. సం.	రుణగ్రహీతల పేర్లు మరియు రాబట్టుకోవలసిన * బకాయి మొత్తాలు, వీటి కొరకు ఆస్తులు విక్రయించబడుచున్నవి	స్థిరాస్తుల ప్రదేశం మరియు వివరాలు మరియు రిజర్వు ధర	తనిఖీ తేది	ఆన్‌లైన్ వేలం తేదీ మరియు సమయం
1 2 3 4 5	కె. గోపాల్ కాంచనం లక్ష్మమ్మ కాంచనం శ్రీనివాస ప్రసాద్ ప్రిన్సెస్ జ్యూయలరీ వర్క్‌షాప్ ప్రిన్సెస్ జ్యూయలర్స్ అండ్ డిజైనర్స్ సెక్షన్ 13(2) తేది: 25.11.2021 క్రింద నోటీసు ప్రకారం **రూ.2,11,38,222.61/-**	కర్నూలు జిల్లా, కర్నూలు సబ్ రిజిస్ట్రార్, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 277.77 చ.గజాల విస్తీర్ణంతో వార్డ్ నం.40, సర్వే నం.122, ఫ్లాట్ నం.14, డి.నం.40/814 కలిగి టెలికమ్యూనికేషన్ ఆఫీస్ రోడ్, శ్రీనివాస నగర్ వద్ద గల ఇంటి ఆస్తి యావత్తు. **సరిహద్దులు:** ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ఇతరుల స్థలం, తూర్పు: నం.40/814-1 కలిగిన ఇల్లు, పశ్చిమం: నం.40/814-2 కలిగిన ఇల్లు, **కొలతలు:** తూర్పు-పశ్చిమం: 25 అడుగులు, ఉత్తరం-దక్షిణం: 100 అడుగులు **రిజర్వు ధర: రూ.2,29,50,000/- (రెండు కోట్ల ఇరవై తొమ్మిది లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)**	07.12.2024 ఉ॥ 11.00 గం. నుండి సా॥ 4.00 గం. మధ్య	13.12.2024 ఉ॥ 11.00 గం. నుండి మ॥ 12.30 గం. వరకు కనీస బిడ్ పెంపుదల రూ.50,000/- (యాభై వేల రూపాయలు మాత్రమే)

SARFAESI చట్టం, 2002లోని రూల్ 9(1)తో చదువబడే రూల్ 8(6) క్రింద చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం ప్రకటన

పై చట్టంలోని సెక్షన్ 13 (2) క్రింద జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా, SARFAESI చట్టంలోని సెక్షన్ 14 క్రింద జారీ చేసిన **20.03.2020** తేదీగల ఉత్తర్వు ఆధారంగా HDFC బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి దిగువ తెలిపిన ఆస్తిని భౌతిక స్వాధీనం చేసుకున్నారు. సెక్యూర్డ్ క్రెడిటార్లకు బకాయి ఉన్న మొత్తాన్ని రాబట్టుకునేందుకు **16.03.2019** నాటికి **రూ.51,41,226.71/- (యాభై ఒక్క లక్షల నలభై ఒక్క వేల రెండు వందల ఇరవై ఆరు రూపాయల డెబ్బై ఒక్క పైసలు మాత్రమే)** ప్లస్ **17.03.2019** నుండి వసూలయ్యే తేదీ వరకు వర్తించు వడ్డీ, ఖర్చులు మరియు ఇతర చార్జీలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తేదీన ఇ-వేలం ద్వారా సదరు చట్టంలోని రూల్ 8 క్రింద దిగువ వివరించిన ఆస్తిని **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా"** ప్రాతిపదికపై విక్రయించుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ నిర్ణయించారు. రుణగ్రహీత/ తనఖాదారు/ గ్యారంటారు/ సెక్యూర్డ్ ఆస్తి/ బకాయిలు/ రిజర్వు ధర/ తేదీ మరియు సమయం, బయానా మరియు బిడ్ పెంపుదల మొత్తం వివరాలు దిగువ తెలుపబడినవి.

1 2	శ్రీ జక్కా శ్రీనివాస్ శ్రీమతి జక్కా రాజేశ్వరి ఇరువురి నివాసం డి.నం. 29/178-హెచ్ 8-డి -506, ఎన్‌బిఐ కాలనీ, నంద్యాల, కర్నూలు, ల్యాండ్ మార్క్: దాస్టర్ రాణీ ప్రమీల హాస్పిటల్, ఆంధ్రప్రదేశ్ - 518501 సెక్షన్ 13(2) తేది: 18.03.2019 క్